సాక్షి శ్రీకాకుళం

శుక్రవారం । 17 । మార్చి । 2023



అమరజీవికి నివాళి

పొట్టి శ్రీరాములు జయంతిని అధికారులు నిర్వహించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. - IIలో



స్నానానికి నదిలో దిగి..

స్నానానికి నదిలో దిగి ఓ బాలుడు మృతిచెందాడు. శ్రీకాకుళంలో ప్రమాదం జరిగింది. - IIలో

19న రాష్ట్ర సీనియర్స్ మహిళల కబడ్డీ జట్టు ఎంపిక

శ్రీకాకుళం న్యూకాలనీ: ఏపీ రాష్ట్ర సీనియర్స్ మహిళల కబడ్డీ జట్టు ఎంపికలు ఈనెల 19వ తేదీన జరగనున్నాయని సెట్‌శ్రీ సీఈఓ జీవీ ప్రసాదరావు తెలిపారు. గుంటూరులోని బీఆర్ స్టేడియం ప్రాంగణంలో శాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు సీఈఓ పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణులు 75 కిలోలలోపు బరువు కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

న్యూస్‌రీల్

ఆస్తి పన్ను మొండి బకాయిలపై వడ్డీమాఫీ

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ), ఇచ్ఛాపురం: ప్రభుత్వ, ప్రైవేటు భవనాల ఖాళీ స్థలాలు, ఇంటి పన్నుల బకాయిలపై వడ్డీ మాఫీ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవకాశాన్ని మొండి బకాయిదారులు వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. కొన్నేళ్లుగా ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్నులు చెల్లించకుండా ఉన్న వారు ఈ నెల 31వ తేదీలోగా చెల్లిస్తే వడ్డీ మాఫీ చేయనున్నట్లు కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వడ్డేశ్వరం తెలిపారు. ఇప్పటికే పాత బకాయిలు చెల్లించి ఉంటే.. వారందరికి వచ్చే ఏడాదిలో చెల్లించాల్సిన పన్నులో సర్దుబాటు చేసి మిగిలిన మొత్తానికి మాత్రమే పన్ను రశీదుని ఇస్తారని కమిషనర్ తెలిపారు. మొత్తంలో ప్రతి ఏటా మార్చి 31లోగా పన్నులు చెల్లించేందుకు ఏదో ఒక రూపంలో అవకాశాల్ని కల్పిస్తూనే ఉన్నారు. 2019–2021 వరకు కరోనా కష్టకాలంలో ఎంతోమంది పనుల్లేక ఉపాధి కోల్పోవడంతో పన్నులు చెల్లించలేకపోయారని, అలాంటి వారికి ఈ అవకాశం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు పన్నుల లక్ష్యం రూ 53.93కోట్లకు గాను ఇప్పటిరకు రూ 27.53కోట్లు చెల్లించి 51 శాతం లక్ష్యం చేరుకున్నట్లు మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. శ్రీకాకుళంలో 51.40 శాతం, పలాసలో 57.10 శాతం, ఆమదాలవలసలో 43.50 శాతం, ఇచ్ఛాపురంలో 48.90 శాతం పన్నులు వసూలయ్యాయని పేర్కొన్నారు.

సీనియర్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం



శ్రీకాకుళంలో పరీక్షలు రాస్తున్న ఇంటర్ సెకెండియర్ విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో సీనియర్ ఇంటర్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. సెకెండియర్ విద్యార్థులు సెట్–1 ప్రశ్న పత్రంతో తెలుగు, సంస్కృతం, హిందీ, ఒరియా పేపర్లకు పరీక్ష రాశారు. జిల్లా వ్యాప్తంగా 109 పరీక్ష కేంద్రాల్లో జరుగుతున్న పరీక్షలకు రెండోరోజు మొత్తం 26,118 మంది పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా (97.22 శాతం హాజరు) 25,391 మంది పరీక్ష రాశారు. వివిధ కారణాలతో 727 మంది గైర్హాజరయ్యారు. జనరల్ విభాగంలో 24,241 మందికి 664 మంది, ఒకేషనల్ విభాగంలో 1877 మందికి 63 మంది విద్యార్థులు డుమ్మా కొట్టారు. డీవీఈఓ కోట ప్రకాశరావు సారవకోట, జలుమూరు, సరుబుజ్జిలి తదితర కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హెచ్‌పీసీ, డీఈసీ, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు జిల్లాలో 65కిపైగా కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. రెండో రోజు పరీక్షల్లో ఎలాంటి మాల్‌ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదు.

'యాదవులంతా రుణపడి ఉంటాం'



గురునాథ్‌యాదవ్

టెక్కలి: యాదవ సామాజిక వర్గానికి చెందిన నర్తు రామారావును అత్యధిక మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి యాదవులంతా రుణపడి ఉంటారని అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జి.గురునాథ్‌యాదవ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నర్తు రామారావును ఎమ్మెల్సీగా గెలిపించడానికి కృషి చేసిన ప్రజాప్రతినిధులందరికీ ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో రాజకీయంగా యాదవులకు సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్ వెంట యాదవులంతా నడవాలని ఆయన కోరారు.

జీతాల చెల్లింపునకు లైన్ క్లియర్

శ్రీకాకుళం న్యూకాలనీ: చాలాకాలంగా పలు కారణాలతో జీతాలకు నోచుకోని భాషా పండితులకు ప్రభుత్వం న్యాయం చేసింది. దాదాపు 45 నెలలుగా జీతాల చెల్లింపునకు నోచుకోకుండా ఉన్న 2002 డీఎస్సీ హిందీ భాషా పండితుల జీతాల చెల్లింపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో జిల్లాలో 41 మంది పండితులు ఆనందం వ్యక్తం చేశారు. వీరికి టీడీపీ ప్రభుత్వం కొలువులు ఇవ్వలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే 2019లో ఉద్యోగ నియామకాలు కల్పించింది. అయితే అధికారుల తప్పిదం కారణంగా వీరు జీతాలకు నోచుకోలేదు. ఈ విషయాన్ని అన్ని స్థాయిల్లోనూ అందరికీ వివరించారు. సీఎం దృష్టికి సమస్య వెళ్లడంతో ఆయన వెంటనే పరిష్కరించారు. ఈ మేరకు జీతాల చెల్లింపునకు సంబంధించి ఉత్తర్వులు విడుదలయ్యాయి.

సిక్కోలుకు బడ్జెట్ సిరి



సిక్కోలుపై సర్కారు ప్రేమ ఉప్పొంగింది. నిధుల వర్షం కురిసింది. రాజకీయంగా, అభివృద్ధి పరంగా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అపారమైన అభిమానం చూపిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2023–24 ఆర్థిక సంవత్సరానికి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లోనూ కొనసాగించింది. దశాబ్దాలుగా పెండింగులో ఉండిపోయిన నీటిపారుదల ప్రాజెక్టులకు.. దశాబ్దాల కలగా మిగిలిపోయిన పోర్టులు, ఫిషింగ్ హార్బర్లకు ఇబ్బడిముబ్బడిగా నిధులు కేటాయించింది. వాటి పురోగతిపై ఆశలు రేపింది.

- రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు పెద్దపీట
- ఇరిగేషన్ ప్రాజెక్టులు, విద్యాలయాలకు అధిక కేటాయింపులు
- సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా నిధులు
- కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: రాష్ట్ర బడ్జెట్‌లో సిక్కోలుకు కీలక కేటాయింపులు జరిగాయి. విద్య, వైద్యం, సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించింది. కొత్తగా చేపట్టనున్న ప్రాజెక్టులపై ప్రకటన కూడా చేసింది. ఇరిగేషన్ ప్రాజెక్టులకు, విద్యాలయాలకు బడ్జెట్‌లో పెద్దపీట వేసింది. అందరికీ ఆమోదయోగ్యంగా కేటాయింపులు ఉండటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అసెంబ్లీలో గురువారం రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంది. ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉన్న నవరత్నాల పథకాలకు నిధులు కేటాయిస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయింపులు చేసింది.

వంశధార కుడి భాగం పనులకు రూ.180.73కోట్లు



మహానేత వైఎస్సార్ హయాంలో ప్రారంభమైన వంశధార స్టేజ్–2, ఫేజ్–2 పనులను పూర్తిచేయాలన్న ఆశయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర బడ్జెట్‌లో గత ఏడాది కంటే అధికంగా నిధులు కేటాయించారు. గత ఏడాది రూ . 103.72కోట్లు ఇవ్వగా... ఈ ఏడాది రూ.180.73కోట్లు కేటాయించారు. వంశధార కుడి భాగంలో ఉన్న ప్యాకేజీ–87, ప్యాకేజీ–88, హిరమండలం రిజర్వాయర్, హైలెవల్ కెనాల్, హిరమండలం లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భారీగా నిధులు కేటాయించి మరోసారి జిల్లాపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇందులోనే వంశధార నిర్వాసితులకు అదనంగా ప్రకటించిన పరిహారం అందుకోని పెండింగ్ నిర్వాసితుల కోసం రూ. 67.17కోట్లు కేటాయించారు. దీంతో నిర్వాసితులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే సందర్భంలో వంశధార స్టేజ్–2లోని ఫేజ్–2 పనులు, నాగావళి–వంశధార నదులు అనుసంధానం ప్రక్రియ కూడా పూర్తి చేస్తామని ప్రకటించారు.

మహేంద్ర తనయకు రూ.60.12కోట్లు

జిల్లాలో మరో కీలక ప్రాజెక్టయిన మహేంద్రతనయ ఆఫ్‌షోర్ ప్రాజెక్టుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఆమోదంతో ఇప్పటికే పనులు ప్రారంభించింది. ఇప్పుడా పనుల కోసం రూ.60.12కోట్లు కేటాయింపులు చేసింది. దీంతో పనులు ఊపందుకోనున్నాయి. ఇది మహానేత వైఎస్సార్ ఆలోచన నుంచి వచ్చిన ప్రాజెక్టే.



తోటపల్లికి రూ.80.84కోట్లు..



శ్రీకాకుళం, విజయనగరం జిల్లా రైతులకు మేలు చేసే తోటపల్లి ప్రాజెక్టు అభివృద్ధి పనులకు రూ.80.84కోట్లు కేటాయించింది. ఈ నిధులతో ప్రాజెక్టు పెండింగ్ పనులతో పాటు కొత్త కుడి కాలువలో ఉన్న పెండింగ్ పనులు చేపట్టి, శివారు ఆయకట్టుకు నీరు అందించేందుకు అవకాశం ఉంటుంది.

వర్సిటీ ప్రగతికి రూ.7.5కోట్లు



మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన అంబేడ్కర్ యూనివర్సిటీకి ప్రభుత్వం నిధులు కేటాయించింది. వర్సిటీకి ప్రగతికి దోహదపడేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. నైపుణ్య కల్పన, నిర్వహణ, ఇతర అవసరాల కోసం వర్సిటీ అధికారులు రూ.12కోట్లు అడగ్గా ప్రభుత్వం రూ. 7.5కోట్లు కేటాయించింది.

ట్రిపుల్ ఐటీకి రూ. 130కోట్లు..



సాంకేతిక విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. మౌలిక సౌకర్యాల కల్పన, అదనపు భవన నిర్మాణాల కోసం అధిక నిధులు కేటాయించింది. ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీలో ప్రస్తుతం 6వేల మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి వసతి, మౌలిక సౌకర్యాల సమస్య ఉంది. వీటిని అధిగమించేందుకు రూ.130కోట్లు కేటాయించింది. వీటితో భవన నిర్మాణాలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం ఉంటుంది.

మరిన్ని ప్రాజెక్టులు..

ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగు ఫిషింగ్ హార్బర్లు నిర్మాణంలో ఉన్నాయి. జిల్లా మత్స్యకారుల సంక్షేమం దృష్ట్యా రెండో విడతలో ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో కూడా రూ.365 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మించనున్నారు. ఇప్పటికే అవసరమైన 42 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక మంత్రి అసెంబ్లీలో ప్రకటన కూడా చేశారు. వజ్రపుకొత్తూరు మండలంలోని నీళ్లపేటలో ఫిషింగ్ జెట్టీ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. అదే విధంగా ఆమదాలవలస నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటు చేసిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలకు మౌలిక సౌకర్యాలు, భవనాల నిర్మాణం తదితర వాటిని కూడా ప్రాధాన్యతగా తీసుకున్నట్టు బడ్జెట్‌లో ప్రస్తావించారు.

బడ్జెట్‌పై జనవాణి

జనరంజక బడ్జెట్



బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉంది. అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా రూ.2.79 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన అంశాలతో ఆమోదయోగ్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ మధ్యలో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం సరికాదు.

– దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్సీ

మెరుగైన వృద్ధి రేటుకు దోహదం



రాష్ట్రప్రగతికి దోహదం చేసే మెరుగైన వృద్ధి రేటు లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. 2022–23లో రాష్ట్రం 11.43 శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. ఇది దేశంలోనే అత్యధికం. గత బడ్జెట్ మంచి ఫలితాలు ఇచ్చింది.

– ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయ్, పూర్వపు వైస్ చాన్స్‌లర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం.

ప్రజా సంక్షేమ బడ్జెట్



రూ.2,79,279 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్‌లో అన్ని శాఖలకు ప్రాధాన్యత క్రమంలో కేటాయింపులు జరిగాయి. ఈ కేటాయింపులతో మన జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతమవుతాయి. ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన ప్రతి పైసా అర్హులైన వారికి నేరుగా చేరుతుంది. బాబు పాలనలో బడ్జెట్ డబ్బులన్నీ జన్మభూమి కమిటీలు, నాయకులు, కార్యకర్తలే పంచుకుతినేవారు.

– రెడ్డి శాంతి, పాతపట్నం ఎమ్మెల్యే

మహిళా సాధికారతకు..



అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు. అలాగే విద్య, వైద్య రంగాలకు మంచి ప్రాధాన్యమిచ్చారు. మహిళా శిశు సంక్షేమానికి రూ.3,951 కోట్లు, విద్యా రంగానికి రూ.29 వేల కోట్లు, కుటుంబ ఆరోగ్య సంక్షేమానికి రూ.15,882 కోట్ల కేటాయింపు ఎంతో హర్షణీయం.

– డాక్టర్ కిల్లి కృపారాణి, మాజీ కేంద్ర మంత్రి

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత



రాష్ట్ర బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. జగనన్న అమ్మ ఒడి, నాడు–నేడు, ఉన్నత విద్యలో కీలకమైన జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్యా కానుక వంటి పథకాలకు మెరుగైన కేటాయింపులు చేశారు.

– ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు, గౌరవ ప్రొఫెసర్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం

సమగ్ర అభివృద్ధికి పెద్దపీట



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేసేలా ఉంది. ముఖ్యంగా ప్రతి పేదవానికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ కృషి అభినందనీయం. అందులో భాగంగానే విద్య, వైద్యం కోసం జరిపిన కేటాయింపులు అమోఘం.

– చౌదరి పురుషోత్తంనాయుడు, ఏపీ ఎన్‌జీఓ సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు

చారిత్రక బడ్జెట్



రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చారిత్రకంగా నిలిచింది. ప్రధానంగా వ్యవసాయ రంగానికి రూ. 41,436 కోట్లు కేటాయించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను రూపొందించారు.

– సింగుపురం మోహనరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి

సుస్థిర అభివృద్ధి లక్ష్యం



సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారు. వైఎస్సార్ జలకళ, ఇంటింటికీ మంచినీటి కుళాయిల ఏర్పాటు, విశాఖపట్నం పరిపాలనా రాజధానికి అవసరమైన నిధులు, స్కిల్ హబ్‌ల నిర్వహణకు నిధులు మంజూరు చేశారు.

– ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, ప్రిన్సిపాల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం.

హర్షదాయకం



రాష్ట్ర ప్రభుత్వం 2023–24 ఏడాదికి గాను రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చింది. విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక నిధులు కేటాయించారు. ఇది హర్షదాయకం. సామాన్యుల కోసం బడ్జెట్ ఉండడం అభినందనీయం.

– హనుమంతు సాయిరాం, ఏపీ ఎన్‌జీఓ సంఘ జిల్లా అధ్యక్షుడు

ఎమ్మెల్సీగా గెలిచిన అనంతరం సర్టిఫికెట్‌ను తీసుకుంటున్న నర్తు రామారావు



నర్తుకే స్థానిక బెర్త్



- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్తు రామారావు గెలుపు
- కనీస పోటీ ఇవ్వలేకపోయిన ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన టీడీపీ నాయకుడు
- చంద్రబాబు జోక్యం చేసుకున్నా ఫలితమివ్వని పరిస్థితి
- 524 ఓట్ల మెజార్టీతో గెలిచిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: ఎన్నికలు మారాయి. ఫలితం మారలేదు. అభ్యర్థులే మారారు.. పార్టీ ఆధిక్యత మారలేదు. సార్వత్రిక ఎన్నికల్లో మొదలైన వైఎస్సార్ సీపీ విజయ విహారం.. తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లోనూ కొనసాగింది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆ పార్టీనే విజయ పతాకం ఎగురవేసింది. జిల్లాలో టీడీపీ కుట్రలు ఫలించలేదు. ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఆనెపు రామకృష్ణకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి మద్దతు పలికినా లాభం లేదు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నర్తు రామారావు గెలుపును ఆపలేకపోయారు. 524 ఓట్ల మెజార్టీతో నర్తు విజయకేతనం ఎగరవేశారు. కౌంటింగ్ ప్రారంభించిన కొన్ని గంటల్లోనే ఫలితం వచ్చేసింది. ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన టీడీపీ నాయకుడికి ఓటమి తప్పలేదు.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తిరుగులేని విజయం సాధించింది. పోలైన 752 ఓట్లలో 632 ఓట్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నర్తు రామారావుకు పడగా, ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన టీడీపీ నాయకుడు రామకృష్ణకు 108 ఓట్లు మాత్రమే దక్కాయి. అద్భుతం చేస్తామని టీడీపీ నాయకులు చెప్పినా వారి ఆశలు ఫలించలేదు. ఎవరి ఓట్లపైనా ఆశపడకుండా తమ ఓట్లతోనే వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. సామాజిక కోణంలో చిచ్చు రేపి లబ్ధిపొందాలని ఆశించిన టీడీపీ నాయకుడికి చేదు అనుభవం ఎదురైంది. ఆత్మప్రబోధం మేరకు ఓటు వేయాలని ఇండిపెండెంట్ అభ్యర్థి కోరినట్టుగానే వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులంతా తమ పార్టీ అభ్యర్థికి ఓటేసి అఖండ విజయం చేకూర్చారు. టీడీపీ నాయకుల ప్రలోభాలు, కుట్రలు, సామాజిక వర్గం కోణంలో వైఎస్సార్ సీపీ ఓట్లు కొల్లగొట్టేందుకు చేసిన యత్నాలు ఫలించలేదు.

కౌంటింగ్ ఆసక్తికరం..


మొత్తం పోలైన 752 ఓట్లు లెక్కించగా 12ఓట్లు ఇన్‌వాలిడ్ అయ్యాయి. ఒకటి అంకె రాయడానికి బదులు టిక్ పెట్టడంతో ఆ ఓట్లు చెల్లలేదు. ఇవన్నీ వైఎస్సార్‌సీపీకి చెందిన సభ్యులవే కావడం విశేషం. దీంతో వైఎస్సార్‌సీపీకి 632 ఓట్లు మాత్రమే కౌంట్ అయ్యాయి. ఇండిపెండెంట్ అభ్యర్థికి 108ఓట్లునమోదయ్యాయి. దీంతో 524 ఓట్ల ఆధిక్యతతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నర్తు రామారావు విజయం ఖాయం చేసుకున్నారు.

ఎట్టకేలకు నర్తు కల సాకారం..

చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలని నర్తు రామారావు ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారు. కానీ నెరవేరలేదు. గతంలో రెండు సార్లు అసెంబ్లీకి పోటీ చేసినా విజయం వరించలేదు. 2009 ఎన్నికల్లో ఇచ్ఛాపురం నుంచి కాంగ్రెస్ తరఫున, 2014లో వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో చట్ట సభలకు వెళ్లాలన్న కోరిక కలగానే మిగిలిపోయింది. 2019 ఎన్నికల సమయంలో ఈసారి ఎమ్మెల్సీ చేస్తానని వైఎస్ జగన్ హామీ ఇవ్వడంతో ఆయనకు ఆశలు చిగురించాయి. మాట ఇస్తే మడమ తప్పరు అని నిరూపించుకున్న వైఎస్ జగన్ నిర్ణయంతో చట్టసభలకు వెళ్లాలన్న కోరిక సాకారమైంది.

తొలి యాదవ నేత

జిల్లాలో యాదవ సామాజిక వర్గానికి చెందిన నేత తొలిసారి చట్టసభలో అడుగు పెడుతున్నారు. జిల్లా చరిత్రలో ఇంతవరకు ఏ ఒక్క యాదవ నేత చట్టసభలకు వెళ్లలేదు. నర్తు రామారావుకు ఇప్పుడు ఆ అవకాశం వచ్చింది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేయడమే కాకుండా అత్యధిక మెజార్టీతో గెలిచిన నాయకుడిగా నర్తు రామారావు చరిత్రలో నిలిచిపోయారు. ఇప్పటివరకు ఇంత మెజార్టీ వచ్చిన సందర్భం లేదు.



సీఎంకు జీవితాంతం రుణపడి ఉంటా

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): స్వాతంత్య్రం అనంతరం యాదవులకు రాజకీయాల్లో అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. తమకు ఇంత గుర్తింపు ఇచ్చిన సీఎంకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఫలితాలు వెల్లడించాక ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభిమానులు, యాదవుల సమక్షంలో భారీగా బాణసంచా కాల్చి సంబరాలను జరుపుకున్నారు. ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకు ళం వరకు కార్లతో ర్యాలీగా కౌంటింగ్ సెంటర్ వద్దకు చేరుకుని వైఎస్సార్‌సీపీ శ్రేణులు విజ యోత్సవాన్ని జరుపుకొన్నారు. అనంతరం నర్తు మాట్లాడారు. టీడీపీ యాదవుల్ని ఓట్లు, సీట్లు కోసం వాడుకుందే తప్ప ఏనాడూ ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. జిల్లాలో ఉన్న జెడ్పీటీసీలు, ఎంపీటీసీలంతా సహకరించి అభిమానాన్ని చూపించినందుకు రుణపడి ఉంటానన్నారు. అంతేకాకుండా తన గెలుపునకు కృషి చేసిన రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. విజయోత్సవాల్లో పిరియా సాయిరాజ్, నర్తు నరేంద్రయాదవ్, పిన్నింటి సాయి, ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, పిలక రాజ్యలక్ష్మి, సంతోష్, ఆదిరెడ్డి, రజనీకుమార్ దొలాయ్, కడియాల ప్రకాష్, బద్రి ప్రకాష్, గద్దిబోయిన కృష్ణాయాదవ్, మామిడి సంతోష్ పాల్గొన్నారు.



శ్రీకాకుళాన్ని చిరుజల్లులు పలకరించాయి. గురువారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. చీకటి పడిన సమయానికి ఇలా జల్లులు కురిశాయి. – సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం



కౌంటింగ్ కేంద్రానికి వెళుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

పటిష్ట భద్రత మధ్య ఓట్ల లెక్కింపు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు గురువారం పటిష్ట భద్రత మధ్య నిర్వహించారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి బ్యాలెట్ బాక్సులు తీసుకు వచ్చి ట్రేల్లో వేశారు. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఓట్లు లెక్కించారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన కౌన్సెలింగ్ తొమ్మిది లోపు పూర్తి చేశారు. గెలిచిన అభ్యర్థికి ఎన్నికలు సంఘం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఫలితం ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. కలెక్టర్, ఎస్పీతో సహా అధికారులంతా లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించారు.



శాంతి భద్రతలు పర్యవేక్షిస్తున్న ఎస్పీ జీఆర్ రాధిక

బొడ్డేపల్లి రాజగోపాలరావు సేవలు చిరస్మరణీయం

శ్రీకాకుళం అర్బన్: జిల్లా సమగ్రాభివృద్ధికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పద్మరాజు అన్నారు. రాజగోపాలరావు శత జయంతోత్సవాల సందర్భంగా గురువారం శ్రీకాకుళంలోని ఇందిరా విజ్ఞానభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పద్మరాజు మాట్లాడారు. ముందుగా పొట్టి శ్రీరాములు, బొడ్డేపల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి, మాజీ ఎమ్మెల్యే కె.ఎల్.ఎస్ భుక్త, నాయకులు బొడ్డేపల్లి నర్సింహులు, అనకాపల్లి డీసీసీ అధ్యక్షుడు శ్రీరామ్మూర్తి, సనపల అన్నాజీరావు, పేడాడ పరమేశ్వరరావు, హేమారావు, బొడ్డేపల్లి గోవిందగోపాల్, కోత మధుసూదనరావు, డి.గోవింద మల్లిబాబు, కె.వి.ఎల్.ఎస్.ఈశ్వరి, బి.షణ్ముఖరావు, చింతాడ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.


పొట్టిశ్రీరాములు, బొడ్డేపల్లి రాజగోపాలరావు చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అమరజీవి ఆశయసాధనకు కృషి

శ్రీకాకుళం పాతబస్టాండ్: నేటి యువతకు అమరజీవి పొట్టిశ్రీరాములు ఆదర్శప్రాయులని, అటువంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని యువత అన్ని రంగాల్లోనూ రాణించాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. గురువారం పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహనీయుడు శ్రీరాములు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధి కారి రవికుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం క్రైమ్ : మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ వంటి ఆశయాల సాధనకు కృషిచేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని, అమరజీవి జీవితం నేటికీ ఆదర్శనీయమని ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవియై మహా పురుషునిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో డీఎస్పీలు జి.శ్రీనివాసరావు, ఎస్.వాసుదేవ్, సీహెచ్.జి.వి.ప్రసాదరావు, ఏఓ శివరామరాజు, ఆర్ఐ ఉమామహేశ్వరరావు, ప్రదీప్, సీఐ ప్రసాద్, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాధిక

కవితా నిలయం ఉగాది పురస్కార గ్రహీతలు వీరే

శ్రీకాకుళం కల్చరల్: కవితా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది సాహిత్య పురస్కారాల పోటీల్లో విజేతలను అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ రఫీ (ఈ వేమన), భోగెల ఉమామహేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పార్వతీపురానికి చెందిన చింతా అప్పలనాయుడు (అరిసేతిలో బువ్వపువ్వు) ప్రథమ, శ్రీకాకుళానికి చెందిన చోడవరపు వెంకటలక్ష్మీ (మౌనానికిదా సమయం) ద్వితీయ, ఎస్.కోటకు చెందిన నాగమంజరి (ఆయుష్మతి-గుమ్మా)లు రచించిన కవితా సంపుటాలు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి ఈనెల 19న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించే సభలో నగదు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

కొళిగాంలో యువకుడు ఆత్మహత్య


స్వరాజ్ మండలా (ఫైల్)

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొళిగాం గ్రామానికి చెందిన యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సురేంద్ర మండలా రెండో కుమారుడు స్వరాజ్ మండలా(23) స్థానిక ఇటుక బట్టీలో మూడేళ్లగా గుమస్తాగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి ఇటుకబట్టీ ప్రాంతంలోని ఓ చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందినట్లు కూలీలు గుర్తించారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు, క్లూస్ టీంలు ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు చేశారు. మృతదేహాన్ని గురువారం ఇచ్ఛాపురం సామాజిక ఆస్పత్రికి తరలించి శవ పంచనామా నిర్వహించారు. తండ్రి సురేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న పట్టణ ఎస్ఐ కె.గోవిందరావు తెలిపారు. పెద్ద కుమారుడు సురేష్ మండలా ఏడాదిన్నర క్రితం హరిపురంలో ఇంటికి విద్యుత్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌తో మరణించగా, ఇప్పుడు రెండో కొడుకు కూడా మృతిచెందడంతో తల్లి కుంబాల మండలా కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బి.రామారావు తెలిపారు.

సిక్కోలు మహిళలకు జాతీయ స్థాయిలో గుర్తింపు

శ్రీకాకుళం అర్బన్/హిరమండలం: జాతీయ స్థాయిలో సిక్కోలు గిరిజన మహిళలకు గుర్తింపు రావడం ఆనందదాయకమని కోవె ఉత్తరాంధ్ర కార్యదర్శి గీతా శ్రీకాంత్ అన్నారు. గురువారం విజయవాడలోని పున్నమి ఏపీటీడీసీ అతిథి గృహంలో జరిగిన కోవే జాతీయ స్థాయి సమావేశంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి చెందిన స్వర్ణముఖి, వంశధార ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్‌కు నాయకత్వం వహిస్తున్న సవర తులసి, దేవాది సుజాతలకు జాతీయ స్థాయిగుర్తింపు లభించింది. దేశవ్యాప్తంగా రెండు వందలకు పైగా మహిళా పారిశ్రామికవేత్తలు తమ ప్రగతిని ఎంట్రీల రూపంలో పంపగా అందులో కేవలం 12 ఎంట్రీలను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు చెందిన స్వర్ణముఖి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ తరపున సవర తులసి, వంశధార ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ తరపున దేవాది సుజాతలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఏపీఐఐసీ ఎండీ శ్రీజన గుమ్మళ్ల ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోవే జాతీయ చైర్‌పర్సన్ మధు త్యాగి, అవార్డ్స్ చైర్‌పర్సన్ ప్రొద్దుటూరి సౌదామిని, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఏపీ టూరిజం చైర్మన్ ప్రసాద్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాఖ కోవే అధ్యక్షురాలు రాధిక, సెక్రటరీ విజయలక్ష్మి, నేషనల్ సెక్రటరీ అపర్ణ, లలిత తదితరులు పాల్గొన్నారు.



సవర తులసి, దేవాది సుజాతలను అభినందిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి

స్నానానికి నదిలో దిగి బాలుడి మృత్యువాత

శ్రీకాకుళం క్రైమ్ : స్నానానికని స్నేహితులతో కలిసి నాగావళి నదిలో దిగిన 14 ఏళ్ల బాలుడు మృత్యువాత పడిన ఘటన బుధవారం శ్రీకాకుళం పట్టణంలో చోటుచేసుకుంది. రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ కె.లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. తుమ్మవీధికి చెందిన నెక్కళ్ల యోగి, రాజారత్నం దంపతులకు ఇద్దరు కుమారులు షణ్ముఖసాయి, పూర్ణచంద్రరెడ్డి (14) ఉన్నారు. గురువారం మధ్యాహ్నం మిత్రులతో కలిసి కృష్ణాపార్కు నాగావళి నదికి స్నానానికి వెళ్లారు. నదిలో దిగిన వెంటనే పూర్ణచంద్ర మునిగిపోతుండటంతో అన్న షణ్ముఖసాయి కేకలు వేశాడు. స్థానికులు చేరి బయటకు తీశారు. వెంటనే రిమ్స్ ప్రభుత్వాసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. బాలుడు మృతిచెందాడని వైద్యులు నిర్ధారించి పోలీసులకు సమాచారం అందించారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. కళ్లముందే తమ్ముడు నదిలో మునిగిపోవడం చూసి షణ్ముఖసాయి షాక్‌నుంచి తేరుకోలేకపోతున్నాడు.


పూర్ణచంద్రరెడ్డి మృతదేహం

బావిలో పడిన వృద్ధురాలు

- కాపాడిన అగ్నిమాపక సిబ్బంది

సోంపేట: సోంపేట పట్టణానికి చెందిన వృద్ధురాలు బావిలో పడగా.. అగ్నిమాపక సిబ్బంది చాకచాక్యంగా వ్యవహరించి కాపాడారు. రామాలయం వీధికి చెందిన 70 ఏళ్ల వృద్ధురాలు పొందర యశోద అదుపుతప్పి నేలబావిలో పడిపోయింది. వెంటనే స్థానికులు స్పందించి అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేశారు. సిబ్బంది సకాలంలో చేరుకుని తాడు సహాయంతో వృద్ధురాలిని బయటకు తీశారు. అనంతరం 108లో సామాజిక ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక శాఖాధికారి ఎస్.వరహాలు, సిబ్బంది ఎస్.మోహనరావు, ఆర్.సింహాచలం, ఎం.నరసింగరావు, ఎల్.నరేష్, ఎం.ఎం.దత్తా తదితరులు పాల్గొన్నారు.


వృద్ధురాలిని బయటకు తీస్తున్న సిబ్బంది

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	56,150-00
బంగారం(22సి. 10గ్రా.)	51,800-00
వెండి (కిలో)	71,200-00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 420.00
విజయనగరం	రూ. 424.00
శ్రీకాకుళం	రూ. 424.00

చికెన్

బ్రాయిలర్		
లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹120	₹195	₹ 215

లక్ష్యానికి మించి స్త్రీనిధి రుణాలు

ఎచ్చెర్ల: స్త్రీనిధి ద్వారా లక్ష్యానికి మించి రుణాలు అందిస్తున్నట్లు స్త్రీనిధి ప్రాజెక్ట్ జిల్లా మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. గురువారం ఎచ్చెర్ల వెలుగు కార్యాలయంలో సీసీలు, సీఎఫ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది రూ.180 కోట్ల రుణాలు అందించడం లక్ష్యం కాగా ప్రభుత్వం రూ.190 కోట్లు విడుదల చేసిందన్నారు. ఇప్పటివరకూ రూ.160.92 కోట్లు పంపిణీ చేశామన్నారు. ఈ నెలాఖరుకల్లా రూ.30 కోట్ల రుణాలు అందిస్తామని చెప్పారు. ఇప్పటివరకూ 97 శాతం రికవరీ జరిగిందని, నెలాఖరుకు శతశాతం రికవరీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. స్త్రీనిధి నిర్వహణలో సిక్కోలు రాష్ట్రంలో ప్రతిసారీ ప్రథమస్థానంలో నిలుస్తోందని, ఈ ఏడాది కూడా ప్రథమ స్థానం సాధించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతి మహిళకు జీవనోపాధిని కల్పించి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు రూ.పది లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తామని, 11 శాతం వడ్డీతో 24 నుంచి 36 వాయిదాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పది మంది సభ్యులున్న గ్రూపులకు రూ.4 లక్షలు, పది మంది దాటి సభ్యులుంటే రూ.4.50 లక్షలు అందిస్తామని వివరించారు. ఏప్రిల్ 1 నుంచి ఆటోడెబిట్ పద్ధతిలో రికవరీ ప్రారంభిస్తామన్నారు. బాగా పనిచేసిన గ్రామసంఘాలు, మండల మహిళా సమాఖ్య, వీఓఏలకు ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. 2020-21 సంవత్సరానికి జిల్లాకు రూ.70 లక్షల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నగదును వీవోఏలకు, గ్రామ సంఘాలకు, మండల మహిళా సమాఖ్యలకు పంపించనున్నామని చెప్పారు. వారు ఆయా సంఘాల అభివృద్ధికి వినియోగించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో రామ్మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న స్త్రీనిధి ప్రాజెక్టు జిల్లా మేనేజర్ సత్యనారాయణ

మత్తు పదార్థాలను నియంత్రించండి

శ్రీకాకుళం క్రైమ్: జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా సాగుతున్న గుట్కా, ఖైనీ, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల కార్యకలాపాలను నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. గంజాయి, డ్రగ్స్‌తో యువత మత్తుకు బానిసలవుతున్నారని చెప్పారు. మెడికల్ మాఫియా తీవ్రంగా పెరిగిందని, నాసిరకం మందులతో ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. సోషల్ మీడియాలో అశ్లీల చిత్రాలను కట్టడి చేయాలని విన్నవించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ స్పందిస్తూ ప్రత్యేక బృందం వేసి నివారణ చర్యలు చేపడతామని తెలిపారు.


అడిషనల్ ఎస్పీకి వినతి పత్రం అందజేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

Walk In-Interview
A reputed organization in Kakinada Requires the Following key position
Senior Marketing Officers
Field Officers & Sales Executives
Candidates with any degree can apply and experienced persons will be only considered
Arrtactive Salary Packages & Incentives will be given
Interested candidates can walk along with original certificates, Xerox copies & Passport size Photos.
INTERVIEW DATE : 24-03-2023 Friday at 10 A.M.
ADDRESS : Blue Earth Hotel, Day & Night Junction, Srikakulam. Contact : 94913 76845

తైక్వాండో పోటీల్లో సిక్కోలు హవా



పతకాలతో పాటు ట్రోఫీ అందుకుంటున్న క్రీడాకారులు

శ్రీకాకుళం న్యూకాలనీ:

రాష్ట్ర తైక్వాండో పోటీల్లో సిక్కోలు పాగా వేసింది. విశాఖపట్నం జిల్లా ఎలమంచిలిలోని వైఎస్సార్ ఇండోర్ స్టేడియం వేదికగా 40వ ఏపీ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్, 5వ ఏపీ క్యాడెట్స్ బాలబాలికల తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 10 నుంచి 12 వరకు జరిగాయి. ఇందులో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు ఆరు బంగారు, మూడు రజత, ఏడు కాంస్య పతకాలతో కలిపి మొత్తం 15 పతకాలు సాధించి శభాష్ అనిపించారు. ఓవరాల్ చాంపియన్‌షిప్ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచారు. కోచ్ మేనేజర్లుగా కురిటి తారకరామా, లక్ష్మణరావు, ముద్దాడ శిరీష, ధనలక్ష్మి వ్యవహరించారు. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు క్రీడాకారులకు ఉన్నతంగా తర్ఫీదును అందించి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేస్తున్నారు. కాగా, జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలకు రాష్ట్ర పోటీల్లో బంగారు పతకాలు సాధించిన డి.త్రివేణి, పి. యషిత, ఎ.ప్రశాంత్ కుమార్, టి. ఢిల్లేశ్వరరావు, జి.హిమచందన్, జి.రిత్విక్ లోకేష్ ఎంపికయ్యారు. ఈ నెల 28 నుంచి 31 వరకు రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ఏపీ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. వివిధ కేటగిరీల్లో ఆర్.తన్మయి, వి.చాతుర్య, ఎ.దేవి ప్రసాద్ రజిత పతకాలు దక్కించుకోగా.. పి.గగన్, వి.రుషికేశ్, జి.రోహిత్, ఆర్.చతుర్ సాయిప్రీతం, ఎం.సంజన, ఎం.జోషిక, ఎస్.శ్రీశాన్వి కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. జిల్లా క్రీడాకారుల రాణింపు పట్ల రాష్ట్ర ఒలింపిక్ అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెంటాడ సాంబమూర్తి, చీఫ్ కోచ్ ఎం. మాదురీలత, శివకుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

VEHICLE FOR SALE
- Vehicle For Sale Registration 2015 TATA Motors 1613 GUR18500 6 Wheeler. Cont: 9704449786 [S-1156372]

ASTROLOGY
- శ్రీ బాలాజీ అనుగ్రహ జ్యోతిష్య పీఠం పండిట్: శ్రీ బాలాజీ అనుగ్రహ ఆరదనతో విద్య, ఉద్యోగం, భార్యా భర్తల గొడవలు, కోర్టు కేసులు, వ్యాపారం, సంతానం, సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్న ఫోన్ ద్వారా పరిష్కారం. Ph: 9902893454 [H-793586]

WANTED
- AR Tech సంస్థలో (15000/- to 20,000/-) పని చేయుటకు వయస్సు : 18 to 28లోపు (Un married) యువతీ, యువకులు కావలెను. 10th, ఇంటర్, ITI, Dip, PG (ఉచిత వసతి). ఫోన్: 99660 80111, 93905 28568 [V-2571]

- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9959617239,7799895258 [M-1190597]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795229]
- VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q: 5th- డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూ ఫ్రీ, Hyd. Ph: 7995374999 [HA-1086]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
రీజనల్ ఆఫీస్, హెచ్. నెం.8, సింహ ద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942-270919, 270944

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13 (2) క్రింద (చట్టం 54 క్రింద 2002) ప్రకటన.

1) ఉమెన్స్ బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ : 08942-280260
Ref:01861:SN:2022-2023: 11/ — తేది.05.01.2023
దిగువ వారికి
1) శ్రీ కాకరపర్తి చంద్రశేఖర శర్మ, తండ్రి. సోమేశ్వర రావు, C/o శ్రీ మల్లేశ్వర రావు, వార్డు నెం.36, డోర్ నెం.16-13-137, సీపన్నాయుడుపేట, శ్రీకాకుళం-532001.
2) శ్రీమతి కాకరపర్తి సౌజన్య, భర్త. కాకరపర్తి చంద్ర శేఖర శర్మ, C/o శ్రీ మల్లేశ్వర రావు, వార్డు నెం.36, డోర్ నెం.16-13-137, సీపన్నాయుడుపేట, శ్రీకాకుళం-532001.
3) శ్రీ దబ్బీరు ప్రసాద రావు, ఫ్లాట్ నెం.ఎఫ్-4, మొదటి అంతస్తు, కుమార్ రెసిడెన్సీ, ఫరీద్‌పేట గ్రామం, ఎస్ ఎమ్ పురం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా-532001 (లేదా) ఫ్లాట్ నెం.32ఎ, శ్రీనివాస నగర్ కాలనీ, శ్రీకాకుళం జిల్లా-532001.
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు - మా నుండి మీరు వినియోగించుకున్న ఋణ సౌకర్యములకు సంబంధించి - ఎన్.పి.ఎ గా వర్గీకరించబడినది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా శ్రీ కాకరపర్తి చంద్రశేఖర శర్మ, ఉమెన్స్ బ్రాంచి వారి వద్ద నుండి తీసుకున్న లోన్‌లు యొక్క బకాయిలను / వడ్డీని / ఇన్‌స్టాల్‌మెంట్‌లను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తేది. 29.12.2022 తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా తేది. 29.12.2022 నాటికి రూ.1,94,173.38 పై (అక్షరాల ఒక లక్ష తొంభై నాలుగు వేల నూట డెబ్బై మూడు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ స్వభావం	పరిమితి (లక్షలలో)	వర్తించు వడ్డీ (% p.a.)	బకాయి మొత్తం (రూ.)
HLPGN	5.00	8.00%	రూ.1,94,173.38 పై
మొత్తం	5.00	-	రూ.1,94,173.38 పై

ఆస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం, ఫరీద్‌పేట గ్రామం, ఎస్ ఎమ్ పురం, రెవెన్యూ సర్వే నెం.571/10 భాగం లోని విస్తీర్ణం 932.3 చ॥గ॥లలోని 18.65 చ॥గ॥లుతో గల కుమార్'స్ రెసిడెన్సీ యొక్క 1వ అంతస్తు నందు ప్లింత్ ఏరియా 750 చ॥అ॥లు నందు ఫ్లాట్ నెం.9 తో గల భూమి & నివాసయోగ్యమైన ఫ్లాట్ శ్రీ కె. చంద్రశేఖర శర్మ గారికి చెందినది. అపార్ట్‌మెంట్ హద్దులు : తూర్పు : కొత్తకోట దక్షిణమూర్తి యొక్క మెట్ట భూమి, దక్షిణం : పైడి పోలమ్మ యొక్క మెట్ట భూమి, పడమర : 30 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు, ఉత్తరం : కొత్తకోట గర్గయ్య మరియు సిరుగుడి లావణ్య కుమార్ యొక్క మెట్ట భూమి మరియు రోడ్డు. ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఎన్. నరసింహరాజు యొక్క ఫ్లాట్ నెం.10, ఉత్తరం : కామన్ కారిడార్, పడమర : జయ మన్మథరావు యొక్క ఫ్లాట్ నెం.8, దక్షిణం : ఓపెన్ టు స్కై.

2) రాజాపురం బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ : 08947-236137
Ref:CRLD:SN: — తేది.05.01.2022
దిగువ వారికి
1) శ్రీ ఆసి ఉమాపతి రెడ్డి, తండ్రి. ఆసి అనంత్, ఇంటి నెం.1/301, బీసి కాలనీ, ఆర్ బెలగాం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా-532290.
2) శ్రీమతి ఆసి లక్ష్మి, భర్త. ఆసి ఉమాపతి రెడ్డి, ఇంటి నెం.1/301, బీసి కాలనీ, ఆర్ బెలగాం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా-532290.
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు - మా నుండి మీరు వినియోగించుకున్న ఋణ సౌకర్యములకు సంబంధించి - ఎన్.పి.ఎ గా వర్గీకరించబడినది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా శ్రీ ఆసి ఉమాపతి రెడ్డి, రాజాపురం బ్రాంచి వారి వద్ద నుండి తీసుకున్న లోన్‌లు యొక్క బకాయిలను / వడ్డీని / ఇన్‌స్టాల్‌మెంట్‌లను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తేది. 23.12.2022 తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా తేది. 23.12.2022 నాటికి రూ.9,47,306.01 పై (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఏడు వేల మూడు వందల ఆరు రూపాయల ఒక పైస మాత్రమే) ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ స్వభావం	పరిమితి (లక్షలలో)	వర్తించు వడ్డీ (% p.a.)	బకాయి మొత్తం (రూ.)
ABPTL	రూ.10,00,000/-	9.90%	రూ.9,47,306.01 పై

ఆస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం, బి సి కాలనీ, ఆర్ బెలగాం గ్రామం, డోర్ నెం.1-301, సర్వే నెం.444/24 వద్ద గల 123 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి మరియు భవనం శ్రీ ఆసి ఉమాపతి రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : దూపాన కుందమ్మ యొక్క టిన్ రూఫ్ ఇల్లు, దక్షిణం : రోడ్డు, పడమర : రోడ్డు, ఉత్తరం : జీరు మోహన రావు యొక్క ఇల్లు.

3) Ref:CRLD:SN: — తేది.02.02.2023
దిగువ వారికి
1) శ్రీ కేశవ సాహు, తండ్రి. హరికృష్ణ సాహు, ఇంటి నెం.3-35, గణేష్ గుడి దగ్గర, వడ్డి జల్లుపుట్టుగ, డి గొనపపుట్టుగ, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా-532312.
2) శ్రీ శ్రీను సాహు, తండ్రి. హరికృష్ణ సాహు, ఇంటి నెం.3-35, గణేష్ గుడి దగ్గర, వడ్డి జల్లుపుట్టుగ, డి గొనపపుట్టుగ, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా-532312.
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు - మా నుండి మీరు వినియోగించుకున్న ఋణ సౌకర్యములకు సంబంధించి - ఎన్.పి.ఎ గా వర్గీకరించబడినది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా శ్రీ కేశవ సాహు, రాజాపురం బ్రాంచి వారి వద్ద నుండి తీసుకున్న లోన్‌లు యొక్క బకాయిలను / వడ్డీని / ఇన్‌స్టాల్‌మెంట్‌లను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తేది. 29.01.2023 తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా తేది. 28.01.2023 నాటికి రూ.6,38,241.08 పై (అక్షరాల ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల నలభై ఒక్క రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే) ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ స్వభావం	పరిమితి (లక్షలలో)	వర్తించు వడ్డీ (% p.a.)	బకాయి మొత్తం (రూ.)
Housing Loan	రూ.7,00,000/-	7.85%	రూ.6,38,241.08 పై

ఆస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం, డి గొనపపుట్టుగ, వడ్డి జల్లుపుట్టుగ గ్రామం, డోర్ నెం.4-128, సర్వే నెం.49/2 వద్ద గల 691.25 చ॥అ॥లు విస్తీర్ణం గల భూమి మరియు భవనం శ్రీ కేశవ సాహు గారికి చెందినది. హద్దులు : తూర్పు : రత్నాల రఘునాథ్ యొక్క స్థలం, దక్షిణం : దాస్ దలాయి, బృందావన దలాయి యొక్క స్థలం, పడమర : రోడ్డు, ఉత్తరం : రోడ్డు.

4) బలగ బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ : 08942-225855
Ref:CRLD:SN:78700/11/2022 — తేది.03.02.2023
దిగువ వారికి
1) శ్రీ వప్పల దివాకర రావు, తండ్రి. పి. చెల్లయ్య లేటు, డి నెం.15-28, కాలేజ్ రోడ్డు, పొందూరు, శ్రీకాకుళం-532168.
2) శ్రీమతి వప్పల భారతి, భర్త. శ్రీ వప్పల దివాకర రావు, డి నెం.15-28, కాలేజ్ రోడ్డు, పొందూరు, శ్రీకాకుళం-532168.
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు - మా నుండి మీరు వినియోగించుకున్న ఋణ సౌకర్యములకు సంబంధించి - ఎన్.పి.ఎ గా వర్గీకరించబడినది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా శ్రీ వప్పల దివాకర రావు, బలగ బ్రాంచి వారి వద్ద నుండి తీసుకున్న లోన్‌లు యొక్క బకాయిలను / వడ్డీని / ఇన్‌స్టాల్‌మెంట్‌లను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తేది. 29.01.2023 తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా తేది. 03.02.2023 నాటికి రూ.27,67,389.33 పై (అక్షరాల ఇరవై ఏడు లక్షల అరవై ఏడు వేల మూడు వందల ఎనభై తొమ్మిది రూపాయల ముప్పై మూడు పైసలు మాత్రమే) ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ స్వభావం	ఎన్.పి.ఎ తేదీ నాటికి అంటే తేది.29.01.2023 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ w.e.f తేది.31.10.2022 నుండి 03.02.2023 వరకు	జరిమానా వడ్డీ (సాధారణ)	బ్యాంక్ చేసే ఖర్చులు / ఛార్జీలు	మొత్తం బకాయి
HLGEN	రూ.27,05,437.33 పై	రూ.61,854/-	రూ.98.00	0.00	రూ.27,67,389.33 పై
మొత్తం బకాయి :					రూ.27,67,389.33 పై

ఆస్తి వివరములు : శ్రీకాకుళం, పొందూరు గ్రామ పంచాయితీ, మోడర్న్ కాన్వెంట్ స్కూల్ దగ్గర, పార్వతి నగర్ కాలనీ, దగరలో గల డోర్ నెం.15-28, సర్వే నెం.7-20 వద్ద గల 210 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి మరియు భవనం శ్రీ పి. దివాకర రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : కూన లక్ష్మి యొక్క ఖాళీ స్థలం, పడమర : పొందూరు నుండి లక్ష్మీపేట ఆర్ & బి రోడ్డు, ఉత్తరం : 15 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : యారుకోళు అప్పలరాజు యొక్క ఖాళీ స్థలం.

5) హరిపురం బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ : 08947-237004
Ref:Harip/CRLD:SN:Dec 02 — తేది.09.12.2022
దిగువ వారికి
1) శ్రీ తెలంగాణ తారకేశ్వర రావు, తండ్రి. టి. వల్లయ్య, డి నెం.135, మెయిన్ వీధి, సువర్ణపురం గ్రామం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532243.
2) శ్రీ తెలంగాణ వల్లయ్య, తండ్రి. పి. పాపయ్య లేటు, డి నెం.135, మెయిన్ వీధి, సువర్ణపురం గ్రామం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532243.
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు - మా నుండి మీరు వినియోగించుకున్న ఋణ సౌకర్యములకు సంబంధించి - ఎన్.పి.ఎ గా వర్గీకరించబడినది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా శ్రీ తెలంగాణ తారకేశ్వర రావు & శ్రీ తెలంగాణ వల్లయ్య, హరిపురం బ్రాంచి వారి వద్ద నుండి తీసుకున్న లోన్ ఖాతా నెం.296230100008595 యొక్క బకాయిలను / వడ్డీని / ఇన్‌స్టాల్‌మెంట్‌లను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తేది. 28.11.2022 తేదీన మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా తేది. 03.12.2022 నాటికి రూ.12,41,056.44 పై (అక్షరాల పన్నెండు లక్షల నలభై ఒక్క వేల యాభై ఆరు రూపాయల నలభై నాలుగు పైసలు మాత్రమే) ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

ఋణ స్వభావం	పరిమితి (లక్షలలో)	వర్తించు వడ్డీ (% p.a.)	బకాయి మొత్తం (రూ.)
HLPGN	రూ.11,00,000/-	7.35%	రూ.12,41,056.44 పై

ఆస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, సువర్ణపురం గ్రామం & పంచాయితీ వద్ద గల సర్వే నెం.25/10 లోని 100 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి & నివాసయోగ్యమైన భవనం శ్రీ తెలంగాణ వల్లయ్య, తండ్రి. టి. పాపయ్య లేటు గారికి చెందినది. హద్దులు : తూర్పు : కొర్రాయి లోలాక్షి యొక్క స్థలం, పడమర : బతకల వెంకట రావు యొక్క స్థలం, ఉత్తరం : వీధి రోడ్డు, దక్షిణం : రోడ్డు.

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) విభాగము పరిధిలో మీరు చెల్లించవలసిన పైన చెప్పిన బకాయి మొత్తముతో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు వడ్డీ రేటు ప్రకారము ఎన్.పి.ఎ తేదీ నుండి నెలవారీ వడ్డీతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ పైన తెలిపిన ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకొని తగు చర్యలు తీసుకొనుటకు మాకు అవశ్యకం ఏర్పడుతుంది.
1) బకాయి మొత్తములను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది మరియు అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తము బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2) సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంకు వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించటమైనదని దయచేసి మీరు గమనించగలరు. ఇంకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందని మీరు గమనించగలరు.
3) సదరు చట్టం 13(8) విభాగం ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీ చేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట, లేదా ప్రైవేట్ ఒప్పందం కొరకు ఈ నోటీసు ప్రచురణ తేదీకి ముందుగా ఏ సమయములోనైనా పైన తెలిపిన మాచే డిమాండు చేయబడిన మొత్తముతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటిని చెల్లించడం ద్వారా మీ సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోగలరని దయచేసి గమనించగలరు.

తేది : 16.03.2023
స్థలం : శ్రీకాకుళం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా